అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి 1

ఆదివారం 09 ఏప్రిల్ 2023

రన్‌ఫర్ జీసస్



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎల్లారెడ్డి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్నటువంటి 8 మండలాల నుంచి సంఘ నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. స్థానిక సీఎస్ఐ చర్చి నుంచి నుంచి ప్రారంభమై స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు వెళ్లి అక్కడ నుండి తిరిగి పోలీస్ స్టేషన్ , గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎద మినిస్ట్రీస్ వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల క్రైస్తవులు, పాస్టర్‌లు పాల్గొన్నారు.

బొమ్మ బొరుసు ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు



నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని తలమడ్ల గ్రామ శివారులో బొమ్మ బొరుసు ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో అక్కడికి వెళ్ళగా అక్కడ పది మంది బొమ్మ బొరుసు ఆడుతున్నారు. వారి నుండి సుమారుగా 14,460 రూపాయలు, 7 సెల్ ఫోన్లు, 9 ద్విచక్ర వాహనాలనుస్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

ఆగం చేసిన అకాల వర్షం

- ఈదురుగాలుల ధాటికి నేలకొరిగిన వరి
- కొనుగోలు కేంద్రాల వద్ద తడిచిన ధాన్యం
- వరి చేతికొచ్చిన వేళ.. రైతులకు తీవ్ర నష్టం

నవతెలంగాణ-బోధన్/నసురుల్లాబాద్

ఈదురుగాలుల వర్షం దాటికి పలు చోట్ల వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి నేలకొరగగా, పలు చోట్ల కోతలు కోసి ఆరబెట్టిన ధాన్యం తడిచి ముద్ద యింది. కాగా తడిచిన ధాన్యమూ కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అకాల వర్షం, ఈదురుగాలుల ప్రభావంతో బోధన్ మండలంలో చేతికొచ్చిన వరిపంటలు పలుచోట్ల నేలకొరిగాయి. శనివారం రాత్రి అకాల వర్షంతో వరితో పాటు మొక్కజొన్న, ధాన్యం తడిసిపోయింది. బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడ్డారు. బోధన్ నియోజకవర్గంలో రైతులు 18 వేల ఎకరాలలో వరి పండించినట్లు ఇంచార్జి ఏడీఏ సంతోష్ తెలిపారు. అలాగే సన్ ఫ్లవర్, మొక్కజొన్న, శనగ అమ్మకాలు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఈ నెల 21వ తేది నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.



బోధన్‌లో నేలకొరిగిన వరి పంట



నసురుల్లాబాద్‌లో ధాన్యం తడవకుండా పట్టా కప్పుతున్న రైతులు

తడిచిన ధాన్యమూ కొంటా : ఏఎంసీ చైర్మన్

బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో రైతులు ఆరబెట్టి న ధాన్యం శు క్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోవ డంతో శనివారం ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయి తడిసిన ధాన్యాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి బోధన్ వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్టు తెలిపారు. రైతుల ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు. అకాల వర్షంతో ధాన్యం తడిసిన, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ఎమ్మెల్యే సహకారం తో ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని, రైతులు ఆందోళన చెందరాదని భరోసా కల్పించారు. రైతులు తొందరపడి దళారులకు ధాన్యం విక్రయించ రాదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తడిచిన ధాన్యం సైతం కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు.



బోధన్ మార్కెట్‌లో తడిచిన ధాన్యం పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్

చిరుజల్లులతో రైతన్నల ఆందోళన

నసురుల్లాబాద్ : జిల్లాలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి గత రెండు రోజులుగా చిరు జల్లులు పడడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో గత వారం రోజులు అక్కడక్కడ వరి, మొక్కజొన్న పంటలు కోతలు కోస్తున్నారు. కోసిన ధాన్యంలో రోడ్లపై ఆరబెట్టే పనిలో రైతులు నిమగ్నమైయ్యారు. గత రెండు రోజులుగా ఉరుములు మెరుపులతో చినుకులు పడుతుండడంతో ధాన్యం పాడయ్యే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించడంతో రైతులు వరి కుప్పలపై టార్పాలిన్లు కప్పి పంటను కాపాడుకు నేందుకు పాట్లుపడ్డారు. నసురుల్లాబాద్, బీర్కూర్ యాసంగిలో అధిక శాతం వరి మొక్కజొన్న పంటలను సాగు చేశారు. వాతావరణంలో గత రెండు రోజులుగా మార్పులు రావడంతో పాటు చిరుజల్లుల వర్షం కొరియడంతో ఎండబెట్టిన ధాన్యం తడిసిపో తుంది. ఆకాశం మేఘావృతమై ఉండడంతో రైతులు గుబులు చెందుతున్నారు. పొలాల్లో తీసి ఉంచిన వారి ధాన్యం మొక్క జొన్న పంటను సంరక్షించుకొనే పనుని నిమగ్నమయ్యారు. యాసంగిలో పండించిన వరి ధాన్యం సంరక్షణకు రైతులు అష్టకష్టాలు పడ్డారు.

బంతిబంతికి మారుతున్న రేటు

- జోరుగా ఐపీఎల్ బెట్టింగ్
- చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



ఐపీఎల్ బెట్టింగ్ జోరుగా నడుస్తోంది. యువత బలహీనతను ఆసరాగా చేసుకొని బంతిబంతికి రేటు మార్చుతూ బెట్టింగ్ ముఠా చక్రం తిప్పుతోంది. రోజుకు లక్షల్లో చేతులు మారుతున్నాయి. గుట్టుగా సాగుతుండటంతో ఎవరూ ఫిర్యాదులు చేయకపోవడంతో పోలీసులు చర్యలు తీసుకునే ఆస్కారం లేకుండా పోతోంది.

పెద్దకొడప్‌గల్ మండలంలో ఐపీఎల్ బెట్టింగ్ జోరుగా కొనసాగుతోంది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఐపీఎల్ క్రికెట్ ఫీవర్ ఊపుతుంది. యువత బలహీనతను ఆసరాగా సొమ్ము చేసుకోవడంలో బెట్టింగ్ ముఠా స్థానిక నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్ క్రికెట్ పోటీల్లో యువత టీవీల ముందు అతుక్కుపోతున్నారు. అదే క్రమంలో పలువురు బెట్టింగ్‌లకు పాల్పడుతూ డబ్బును పణంగా పెడుతున్నారు. ఇటీవల ప్రారంభమైన ఐపీఎల్ మ్యాచ్‌లను లక్ష్యంగా చేసుకుని బుకింగ్ రాయుళ్ల యువత నుంచి వేలాది రూపాయలు కొల్లగొడుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఐపీఎల్ బెట్టింగ్ జోరుగా సాగుతుంది. ఐపీఎల్‌లో పలుజట్లపై ఇప్పటికే ఎవరికి తోచిన ఆలోచనలతో వారు గెలపోటములపై విశ్లేషణలు చేస్తున్నారు.

పల్లె నుండి పట్టణం అనే తేడా లేకుండా యువతను లక్ష్యంగా చేసుకొని బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. బంతి బంతికి రేటు నిర్ణయిస్తూ బెట్టింగ్ రాయుళ్ల చక్రం తిప్పుతున్నారు. ఆట మొదలైనప్పటినుండి పూర్తయ్యే వరకు సెల్ ఫోన్లో బేరసారాలు నడిపిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకుంటూ టెలిగ్రామ్ వాట్సాప్ వంటి ద్వారా బెట్టింగ్ వ్యవస్థను నడుపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం, పరిసర గ్రామాల్లో 10 నుండి 30 మంది వరకు బుకింగ్ చేసుకునేవారు ఉన్నారని పలు ఆరోపణలు వస్తున్నాయి.

బెట్టింగ్‌లు చట్ట విరుద్ధం

ఎస్ఐ కోనారెడ్డి



బెట్టింగ్‌లు చట్ట విరుద్ధం. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం. బెట్టింగ్‌కు పాల్పడినట్టు ఇప్పటికైతే ఫిర్యాదులు అందలేవు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్టు పక్కా సమాచారం ఉంటే సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ఐపీఎల్‌లో బెట్టింగ్‌లకు పాల్పడి డబ్బులు పోగొట్టుకొని ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలి.

పేద రెడ్డిలను ఆదుకోవాలి



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఫ్లకార్డులు ప్రదర్శిస్తున్న కులస్తులు

నవతెలంగాణ-కామారెడ్డి

రెడ్డిలు అంతా ఐక్యం కావాలని రెడ్డి జాగృతి సంఘం వ్యవస్థాపకులు మాధవరెడ్డి అన్నారు. రెడ్డిలందరూ అన్ని రంగాల్లో అణగదొక్క బడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డిలల్లో కూడా నిరుపేదలున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజారెడ్డి గార్డెన్స్ లో రెడ్ల ఆత్మీయ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్డి జాగృతి సంఘం వ్యవస్థాపకులు బుట్టెం గారి మాధవరెడ్డి హాజరై మాట్లాడారు. రెడ్ల సంక్షేమం కోసం గతంలోనే సీఎం కేసీఆర్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ ఇప్పటివరకు నెరవేర్చలేదని పేర్కొన్నారు. రెడ్డిలలో ఐక్యత లోపించడంతోనే ప్రభుత్వం రెడ్డిల పట్ల చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విషయంలో రెడ్డిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఇకనైనా ప్రతి రెడ్డి మేల్కోవాలని సూచించారు. ఇందుకు రెడ్డిలంతా ఐక్య మై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి రెడ్డిల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అలాగే 5 వేల కోట్ల రూపాయలతో ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల ఏప్రిల్ 11వ తేదీన చేపట్టిన సిద్దిపేట్ రెడ్డి ల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంగం ప్రతినిధులు రామ్ రెడ్డి, ఎడ్ల రాజరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడీ గో బ్యాక్..

- విభజన హామీల అమలెప్పుడు..
- సామాన్యుల సమస్యలు ఎరుగని ప్రధాని
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్



దిష్టిబొమ్మ దహనం చేస్తూ నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపకపోవ డంతో ప్రధాన మోడీ పర్యటన నిరసిస్తూ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ వద్ద మోడీ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన సందర్భంగా ఖమ్మం జిల్లా బయ్యారం ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామీ ఇచ్చారని, వరంగల్ జిల్లా ఖాజీపేట ప్రాంతంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా గిరిజన యూనివర్సిటీని, అగ్రికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఎన్నికల సందర్భంగా పసుపు బోర్డు హామీ సైతం ఇచ్చారని కానీ ఇందులో ఏ ఒక్క హామీని అమలు జరపలేదని తెలిపారు.

ప్రజలపై భారాలను వేస్తున్నారని, దీనికి తోడు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారని అన్నారు. ప్రజల పైన భారాలు మోపటంతో పాటు వైశ్యామ్యాలను పెంచి మతోన్మాద విధానాలతో రాజకీయ లబ్ది కోసం నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తు న్నారని దుయ్య బట్టారు. ఇచ్చిన హామీని అమలు చేయని మోడీ తెలంగాణ పర్యటించే హక్కులేదని అన్నారు. జిల్లా రైతాంగం ఎంతగానో ఎదురు చూసిన పసుపు బోర్డు ఏర్పాటు చేయకపోవ డంతో పాటు మూసివేసిన పరిశ్రమలను తెరిపించడం లేదని, రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల్లో ఏ ఒక్కదానికీ జాతీయ హోదా కల్పించ కుండా నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శించారు.

నరేంద్రమోడీకి తెలంగాణ ప్రజలు సమస్యలు పట్టవని, కేవలం రాజకీయ ప్రయోజనాలు తప్ప మరొకటి లేదని అందువల్లనే ఆయన పర్యటనను నిరసిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్‌రాములు, నూర్జహాన్, సబ్బని లత, ఎం గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్, సుజాత, నగర కమిటీ సభ్యులు మహేష్, కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే చిత్తడి

- బిజ్జల్‌వాడీ స్కూళ్లోకి చేరిన వర్షపు నీరు



స్కూల్ ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

నవతెలంగాణ-జుక్కల్

కొద్దిపాటిగా కురిసిన అకాల వర్షానికి మండలంలోని బిజ్జల్‌వాడి ఎంపిపిఎస్ పాఠశాలలోకి, ఆవరణలో నీరు చేరింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ప్రస్తుతం స్కూళ్లో నలభై మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కాగా భవనం శిథిలమై పెచ్చులూడుతోంది. వర్షం పడితే నీరు కారుకోంది. అకాల వర్షాలు పడితే పాఠశాలలో కూర్చోడానికే విలులేకుండా పాఠశాలలోని రెండు తరగతుల గదిలలో, గ్రౌండ్‌లో నీరు వచ్చి చేరుతోంది. తాజాగా కురిసిన చిరు వర్షానికి నీరు వచ్చి చేరింది. మన ఊరు, మన బడి కింద ఈ పాఠశాలను ఎంపిక చేసి నూతన భవనం నిర్మించి విద్యార్థుల ఇక్కట్లు తొలగించాలని పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించాలని కోరుతున్నారు.

సజావుగా కొనసాగుతున్న పది పరీక్షలు



పరీక్ష కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/సదాశివనగర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు సజావుగానే కొనసాగుతున్నాయని పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు. శనివారం పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ దశరథ్ తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై కోనారెడ్డి వారి సిబ్బందితో కలిసి బందోబస్తు కొనసాగుతోంది. శనివారం గణిత శాస్త్రం పరీక్షకు 204 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరైనట్టు అధికారులు తెలిపారు. సాంఘిక సంక్షేమ విద్యాలయానికి చెందిన ఒక విద్యార్థిని గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు.

గణిత పరీక్ష ప్రశాంతం

సదాశివనగర్ మండలంలో నాలుగు సెంటర్‌లో శనివారం గణితశాస్త్ర పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు ఎంఈవో యూసఫ్ తెలిపారు.

13న దొడ్డికొమురయ్య విగ్రహావిష్కరణ



విప్ గంపగోవర్ధన్‌ను కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కురుమ సంఘం సభ్యులు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దొడ్డి కొమురయ్య విగ్రహం ఆవిష్కరణ ఈ నెల 13వ తేదీనా నిర్వహించనున్నట్టు సంఘం సభ్యులు తెలిపారు. కాగా విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా రావాలని విప్ గంపగోవర్ధన్‌ను కురుమ సంఘం సభ్యులు, జడ్పీటీసీ కోరారు. హైదరాబాద్‌లోని విప్ గంపగోవర్ధన్ నివాసంలో శనివారం కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శేఖర్, నాయకులు నర్సయ్య, కురుమ సంఘం సభ్యులు మల్లేష్, నర్సయ్య, కనకయ్య, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

చిరుతలున్నాయ్.. జాగ్రత్త

- అటవీ ప్రాంతానికి వెళ్లొద్దని అటవీ అధికారుల సూచన
- చంద్రయాన్‌పల్లిలో భయం.. భయం



అటవీ ప్రాంతంలో పరిశీలిస్తున్న అధికారులు



చిరుత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని గన్నారం బీట్‌లోని చంద్రయాన్‌పల్లిలో రెండు చిరుత పులులు సంచరిస్తున్నాయని, కావున గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు శనివారం సూచించారు. గ్రామంలో రెండు చిరుత పులులు సంచరిస్తున్నట్టు శుక్రవారం గ్రామానికి చెందిన రైతు రాజయ్య కంట పడగా.. అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హిమచందన ఆదేశాల మేరకు గన్నారం, చంద్రయాన్‌పల్లి, గిరిజన తండాల్లో ఫారెస్ట్ అధికారులు పరిశీలిం చారు. ఆగ, మగ చిరుత పులులు సంచరిస్తు న్నాయని, రెండు మూడు రోజుల్లో తిరిగి వెళ్లిపోనున్నట్టు తెలిపారు. కావున అప్పటి వరకు అటవీ ప్రాంతంలోకి వెళ్లొద్దని సూచిస్తున్నారు. గన్నారం, చంద్రయాన్‌పల్లి, గిరిజన తండాల్లో మైక్‌ల ద్వారా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎవ్వరూ కూడా అటవీ ప్రాంతంలోకి వెళ్లొద్దని, బీడీ ఆకు తెంపడానికి వెళ్లొద్దని, రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కాగా చిరుతల సంచారంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

ఐమాస్ట్ లైట్లు బిగించండి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ ఎంజే రోడ్డు వద్ద ఐమాస్ట్ లైట్లు బిగించాలని శ్రీనివాసనగర్ కాలనీ ప్రాంత అభివృద్ధి కమిటీ కన్వీనర్ జంగం అశోక్ శనివారం తెలిపారు. హాస్పిటల్ నుంచి ప్రతిరోజు వందల వాహనాలు తిరుగుతున్నాయని, తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో చాలా కష్టంగా ఉందని కనీసం సిగ్నల్స్ బిగించి ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు.

నవతెలంగాణ

నిజామాబాద్

2

ఆదివారం 09 ఏప్రిల్ 2023

బీజేపీని తరిమికొట్టాలి

- అది అభివృద్ధి చేతకాని పార్టీ
- నా బలం కేసీఆర్..బలగం బీఆర్ఎస్ శ్రేణులు
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మత విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీ బీజేపీ అని.. దానికి తరిమికొట్టాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. అభివృద్ధి చేతకాని పార్టీ అని ఆయన విమర్శించారు. నా బలం సీఎం కేసీఆర్ అని.. బలగం బీఆర్ఎస్ శ్రేణులని స్పష్టం చేశారు. శనివారం డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్ గ్రామ శివారులోని అమృత గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. జిల్లా ఇన్చార్జ్, డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్, ముఖ్య అతిథి గౌరవ పార్లమెంట్ సభ్యులు కె.ఆర్.సురేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ వీజీ గంగాధర్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటామని, తమ పార్టీకి కులం, మతం లేదని అన్నారు. బీజేపీ నాయకులు గ్రామాల్లోకి వస్తే తరిమికొట్టండన్నారు. ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేశారో నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. స్థానికంగా ఉన్న ఎంపీ సంవత్సరానికి 5 కోట్లు ఎక్కడెక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేశారో నిలదీయాలని, ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఎక్కడ? అని నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం లేకున్నా ఉద్యమ కాలంలో జెండా భుజాన వేసుకొని.. లారీలకు జైళ్లకు వెరవకుండా రేయింబవళ్లు శ్రమించి పార్టీని కాపాడుకున్న ఘనత కీర్తి గులాబీ సైనికులకే దక్కుతుందన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ అన్నారు. పార్టీ శ్రేణులు వాట్సాప్ గ్రూప్‌లో జైజైలు కొట్టడం కాదని.. ఫేస్‌బుక్‌లో కామెంట్లు, కౌంటర్లు ఇవ్వాలని అన్నారు. గ్రామంలో మనం చేస్తున్న అభివృద్ధి పథకాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, స్థానిక జడ్పీటీసీ దాసరి ఇందిరా లక్ష్మీ నరసయ్య మండల పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు నారాయణ రెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ, సీనియర్ నాయకులు పద్మారావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయిలు, జనరల్ సెక్రెటరీ హరికిషన్, మండల ఉపాధ్యక్షులు అంకం గిరి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, యూత్ అధ్యక్షులు అమీర్, టీఆర్ఎస్వీ నాయకులు శ్రీకాంత్, నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హాజరైన నాయకులు, కార్యకర్తలు

బైక్ అదుపు తప్పి ఒకరు మృతి

- దుబాయ్ నుంచి వచ్చి మృత్యుఒడికి..
- మక్కలు రోడ్డుపై అరబోయటంతో ఘటన

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మక్కలు రోడ్డుపై అరబోయటంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై కచ్చుకాయల గణేష్ వివరాల ప్రకారం.. డిచ్‌పల్లి మండలంలోని నర్సింగ్‌పూర్ (కొత్తపేట్) గ్రామానికి చెందిన అయ్యవారి దేవిదాస్ (40) కొన్ని రోజుల క్రితం దుబాయ్ నుంచి ఇంటికి వచ్చాడు. తన మామను పలకరించడానికి ద్విచక్ర వాహనంపై నర్సింగ్‌పూర్ నుంచి డిచ్‌పల్లి గ్రామానికి వెళ్లాడు. తిరిగి వస్తుండగా.. మార్గమధ్యంలో ఘన్పూర్ పోలీస్ బెటాలియన్ వచ్చే రహదారిపై ఆరబోసిన మక్కలు గమనించకపోవడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం నిజామాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మృతునికి ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. దేవిదాస్ భార్య అయ్యవారి లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం దుబాయ్‌కు వెళ్లే దేవదాస్ మృత్యువాత పోయడంతో గ్రామంలో కుటుంబంలో విషాద చాయలు అమ్ముకున్నాయి.

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-మోపాల్



వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని న్యాల్కల్ గ్రామానికి చెందిన పోతుల మహేందర్ (38) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఆటో మెకానిక్ కొరకు ఈ నెల 2న తన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో భార్య రూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

కమ్మర్‌పల్లిలో మానాల మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొని మానాల మోహన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మోహన్ రెడ్డికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మోహన్‌రెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సుంకెట రవి, సోమ దేవరెడ్డి, నూకల బుచ్చి మల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, సల్లూరి గణేష్ గౌడ్, ఊట్నూర్ ప్రదీప్, వేములవాడ జగదీష్, చింతకుంట రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

గో బ్యాక్ నరేంద్ర మోడీ

- తెలంగాణలో తిరిగే హక్కు మోడీకి లేదు
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శన

నవతెలంగాణ-వర్ని

కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణలో తిరిగే హక్కు ప్రధాని నరేంద్ర మోడీకి లేదని సీపీఐ(ఎం) వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ స్పష్టం చేశారు. శనివారం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనకు నిరసనగా వర్ని మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో 'గో బ్యాక్ ప్రధాని నరేంద్ర మోడీ' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నన్నేసాబ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన హార్టికల్చర్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు హామీలు అమలు చేయకుండా తెలంగాణలో పర్యటించడానికి సిగ్గుండాలన్నారు. సింగరేణి ప్రైవేటీకరిస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి దేశ ప్రజలు సమాధి కడతారని హెచ్చరించారు. ఈ ఆందోళనలో నాయకులు కటారి రాములు, సాయిబాబు, లక్ష్మి సావిత్రి, దత్తు, అంజవ్వ తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సీపీఐ(ఎం) నాయకులు

కరెంట్ షాక్‌తో ఆవు మృత్యువాత



మృత్యువాతపడిన ఆవు వద్ద బాధితుడు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం బెల్లాల్ గ్రామ శివారులో కరెంటు వైరు తెగిపడటంతో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి ఆవు మృత్యువాతపడింది. దీంతో ఆవు ఘటనా స్థలంలోనే మృతి చెందింది. శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. దాంతో కరెంటు వైరు తగిలి బొల్లు ఎల్లం అనే వ్యక్తికి చెందిన ఆవు అక్కడే మృతి చెందింది. తన కుటుంబానికి జీవనాధారమైన ఆవు మృతి చెందడంతో తాను తీవ్రంగా నష్టపోయానని, కావున ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

సాఫ్ట్‌బాల్ అండర్ 10 విభాగంలో సెయింట్‌పాల్ విద్యార్థులకు బహుమతులు



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 2వ తేదీన సుద్ధపల్లిలో జిల్లాస్థాయి అండర్-10 విభాగంలో సాఫ్ట్‌బాల్ పోటీలలో పట్టణంలోని మామిడిపల్లి సెయింట్ పాల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కెప్టెన్‌గా పి.అక్షిత్, శ్రీనిధు జట్టులో చక్కటి ప్రతిభ కనబరిచి మొదటిస్థానంలో నిలిపారు. దీంతో ఆ జట్టులో పీ.అక్షిత్ అనే విద్యార్థికి ఆ టోర్నమెంట్లో బెస్ట్ పిక్చర్ అవార్డు కూడా దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ కేథరిన్ పాల్ అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థిని, తల్లిదండ్రులు దిలీప్, శిరీష, మురళి, సునీతను పాఠశాల యజమాన్యం అభినందించింది.

విభజన హామీలు నెరవేర్చాలి

- నల్ల బ్యాడ్జీలు ధరించి సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ డిమాండ్ చేసింది. ప్రధాని మోడీ హైదరాబాద్ రాకను వ్యతిరేకిస్తూ సీపీఐ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. విభజన చట్ట ప్రకారం దక్కాల్సిన హక్కులను, వాటాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని, సింగరేణి ప్రైవేటీకరించడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వై.ఓమయ్య, రఘురాం, రంజిత్, హనుమాన్లు, అనిల్, సురేష్, దేవేందర్, భాగ్యలక్ష్మి, కవిత, హైమది తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

వైయస్సార్ తెలంగాణ పార్టీలో చేరిన పలువురు మహిళలు

నవతెలంగాణ-ఆర్మూర్

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ ప్రజల తరపున చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గం ఇత్వర్‌పేట్ గ్రామానికి చెందిన మహిళలు శనివారం వైయస్సార్ పార్టీలో బాల్కొండ నియోజకవర్గం నాయకురాలు పిప్పెర లావణ్య ఆధ్వర్యంలో శనివారం చేరారు. పార్టీ కండువా కప్పి ఆమె వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. షర్మిలమ్మ ప్రజల పక్షాన నిలబడి ప్రతి సమస్యపై ప్రభుత్వంతో పోరాడుతున్నదన్నారు. ప్రజలందరూ షర్మిలమ్మకు అండగా నిలబడితే షర్మిలమ్మ ముఖ్యమంత్రి అవుతారని, షర్మిలమ్మ ముఖ్యమంత్రి ఐతే రాజన్న సంక్షేమ పాలన మళ్ళీ వస్తుందని అన్నారు. రాజన్న ద్వారా లబ్ధి పొందిన వారు ప్రతి కుటుంబంలో ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మోడీ సభకు తరలివెళ్లిన బీజేపీ నేత ధన్‌పాల్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి శనివారం పరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, పంచారెడ్డి శ్రీధర్, వినోద్‌రెడ్డి, మండలాధ్యక్షులు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో బలగం చిత్ర ప్రదర్శన



బలగం సినిమా తిలకిస్తున్న స్థానికులు

నవతెలంగాణ-ఆర్మూర్

కుటుంబం, బంధం, బంధుత్వం గొప్పతనం గురించి గొప్పగా చెప్పిన "బలగం" సినిమాను పట్టణంలోని వడ్డెర కాలనీలో మున్సిపల్ కౌన్సిలర్, న్యాయవాది సంగీతా ఖాందేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రదర్శించారు. బంధుత్వం విలువను తెలిపే సినిమా చూసే అవకాశం కల్పించిన సంగీతా ఖాందేష్‌కు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాందేష్ సత్యం, సాయినాథ్, నరేశ్, సుధాకర్, గోపి, రవి, వంశి, నర్సయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మా సమస్య మేమే పరిష్కరించుకుంటాం

- వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామస్తులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మా గ్రామ సమస్యను మేమే పరిష్కరించుకుంటామని, అవసరమైతే ప్రభుత్వ యంత్రాంగం ఉందని, గ్రామంలో కుల బహిష్కరణ, అక్రమ ఇసుక రవాణా అవాస్తవమని వేల్పూర్ మండలంలోని రామన్నపేట్ గ్రామస్తులు తెలిపారు. శనివారం గ్రామంలోని పలు కుల సంఘాల పెద్దలు జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాజరాపు లింబాద్రి, శోభన్, రత్నయ్య మాట్లాడుతూ.. రామన్నపేట్ గ్రామంలో ముదిరాజ్‌లను గ్రామాభివృద్ధి కమిటీ కుల బహిష్కరణ చేసిందని, ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని అబద్దాలు చెప్పారని ఆరోపించారు. అసలు విషయం పక్కన బెట్టి తప్పుడు ప్రకటనలు చేయడం బాధకరమని అన్నారు. గ్రామంలో ఉన్న సుమారు 5 ఎకరాల 30 గుంటల ప్రభుత్వ గైరాన్ భూమికీ అనుమతి లేకుండా అక్రమంగా, దౌర్జన్యంగా ప్రహరీ గోడ నిర్మించారని, ఆ స్థలంలో ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మ ఆలయం నిర్మించారని వివరించారు. అందులోనే శుక్రవారం దేవి, లక్ష్మి నృసింహస్వామి, పాస్కా రాజులు, ఎల్లుల్లా ఎల్లమ్మ కొండాపూర్ ఎల్లమ్మ, పెదంగటి ఎల్లమ్మ ఆలయాలు నిర్మించి ఉన్నాయని, వాటికి వెళ్ళడానికి దారి వదలకుండా, వారికి అనుగుణంగా ప్రహరీ గోడ నిర్మించుకొని గేట్ పెట్టి తాళం వేశారని ఆరోపించారు. ఆలయాలకు వెళ్లడానికి దారి ఇవ్వండని అడిగితే.. 'దారి లేదు ఏమి లేదు. మా గేట్ లొంచే వెళ్లి రండీ అని, గేట్ తాళం తీసేది లేదు అని' అన్నారని వివరించారు. ఈ సమస్యను పక్కన బెట్టి వారిని కుల బహిష్కరణ చేసింద్రని అబద్దాలు చెప్పడం శోచనీయమని అన్నారు. మా గ్రామ సమస్య మేమే పరిష్కరించుకుంటామని ఇందులో ఎవ్వరు తలదూర్చవద్దని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జవ్వాజి వేణు, అంబకాతన్న, సాకలి నారాయణ, సోమ్ సాయన్న, మంగలి దామోదర్, ఎలుక సురేష్ గౌడ్, రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రామస్తులు

లిల్లీపుట్ పాఠశాలలో నవోదయ పరీక్ష

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని యోగేశ్వర కాలనీ లిల్లీపుట్ పాఠశాలలో నవోదయ నమూనా పరీక్షను శనివారం నిర్వహించారు. ఈ పరీక్షకు ముప్కాల్ ప్రాంతం నుంచి 22 మంది విద్యార్థులు పట్టణ పరిధిలోని 80 మంది విద్యార్థులు మొత్తం 102 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. తదనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. ఈ పరీక్ష తమ పాఠశాలలో నిర్వహించడం చాలా గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన వారికి బహుమతి అందజేత

ఆలయానికి దాతల విరాళం


విరాళం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-పిట్లం
మండలంలోని పోతిరెడ్డిపల్లి తండా వీరాంజనేయ ఆలయానికి దాతలు విరాళాలు అందజేసినట్టు ఆలయ నిర్వాహకులు తేజ స్వామి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ భూమి కొనుగోలు నిమిత్తం బాచేపల్లికి చెందిన కాల్వ సాయి రెడ్డి ఐదువేల 16 రూపాయల చెక్కు అందజేయగా, ర్యాల రాం రెడ్డి రాంపూర్ గ్రామవాసి 5వేల 16 రూపాయల చెక్కు అందజేసినట్లు తెలిపారు. కాగా ర్యాల అనంతరెడ్డి రాంపూర్, పోతిరెడ్డిపల్లి కర్మ సిద్దయ్య అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పడిగెల సుభాష్ సెట్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయెద్దు


రైతులతో మాట్లాడుతున్న ఎస్ఐ

నవతెలంగాణ-నసురుల్లాబాద్
రైతులు పండించిన వరి పంటను, ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రోడ్లను ఉపయోగించుకోవద్దని నసురుల్లాబాద్ ఎస్ ఐ రంజిత్ రెడ్డి సూచించారు. శనివారం నసూరుల్లాబాద్ మండలంలోని అంకుల్ క్యాంప్ నుండి హాజీపూర్ వెళ్లే రహదారిపై రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడంతో రైతులకు అవగాహన కల్పించారు. అంకోల్ గ్రామ రైతులకు రోడ్డు భద్రత పై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై వేస్తున్న వరి కుప్పలు, ధాన్యం కుప్పల వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతారని అన్నారు. ధాన్యం కుప్పల వద్ద ఏదైనా ప్రమాదం జరిగితే ఆ రైతుదే బాధ్యత అని ఆయన అన్నారు. రోడ్లపై ధాన్యం పోస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

హామీలను విస్మరించిన మోడీ

- ప్రజాగ్రహానికి గురికాక తప్పదు
- సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో నిరసన


కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్
తెలంగాణ రాష్ట్రానికి అనేకమార్లు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలు, తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలోని హామీలను మరచి మళ్లీ పర్యటనకు వచ్చారని, కానీ తాజాగా మరోసారి హామీలను విస్మరించారని అన్నారు. హామీలను విస్మరించిన మోడీ.. మరోసారి తెలంగాణలో పర్యటనకు వస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు స్పష్టంచేశారు. మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిరసన చేపట్టారు. మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు వెంకట్‌గౌడ్, దశరథ్ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గతంలో తెలంగాణకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నేటికి నెరవేరలేదన్నారు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటకు ఇస్తానని చెప్పి నేటికీ నిధులు కేటాయించలేదని విమర్శించారు. కేకేవై జాతీయ రహదారి నిధులు లేవని, ఎన్‌టిపిసి విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని దానిని కూడా విస్మరించారని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నేటికీ ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. ఆంధ్రాలో పోలవరానికి జాతీయ హోదా ఇచ్చినట్టు తెలంగాణలో ఏదైనా సాగు నీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్నారు. కాళేశ్వరం, రంగారెడ్డి - పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తారు అనుకుంటే దానికి అతీగతి లేదన్నారు. కృష్ణ బోర్డును ఏర్పాటు చేసి తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడం వల్ల నేటికీ రాష్ట్రాల నీటి వాటా తేల్చ లేదన్నారు. చివరకు రాష్ట్రాల పరిధిలోని అధికారాలను కూడా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే విద్యా, విద్యుత్‌కు సంబంధించి హక్కులను తమ ఆధీనంలోకి తీసుకొని ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగాన్ని కారు చౌకగా ప్రైవేటు వాళ్లకు కట్టబెడుతున్నారని ఈ విధానాలకు పూర్తిగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా మోడీ రాకను రాష్ట్ర ప్రజల నిరసనను అర్థం చేసుకొని గతంలో ఇచ్చిన వాగ్దానాలు, విభజన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరో మారు తెలంగాణ రాష్ట్రానికి వస్తే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రజల ఆగ్రహానికి మోడీ గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రధాని మోడీ తెలంగాణలోని ప్రభుత్వ రంగ ఆస్తులను అమ్మివేస్తూ తెలంగాణ రాష్ట్ర విభజన చట్టాన్ని పక్కనపెట్టి రాష్ట్రాన్ని అస్థిర పరిచేలా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు మోతిరాం నాయక్, బాలరాజు, నర్సింలు, రాజయ్య, శివకుమార్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద అన్నదానం


ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న దాతలు

నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ మండల కేంద్రంలో గల హౌసింగ్ బోర్డ్ టీచర్స్ కాలనీ లోనీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం నాడు ఆ కాలనీ వాసులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కాలనీలో ఆలయం నిర్మించుకొని ఆ కాలనీ వాసులు ప్రతి శనివారం ఒకరు చొప్పున అన్నదానం నిర్వహించడానికి సంవత్సర కాలంగా ముందుగానే బుకింగ్లు చేసుకుని పెట్టుకున్నారు. ప్రతి శనివారం ఎవరి పేరు వస్తే వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు ఆ కాలనీకి చెందిన వారు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేపట్టారు.

పాడి రైతులకు ప్రోత్సాహం పట్ల హర్షం


సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి
పాడి సంపదను పెంచడానికి, పాల రైతుల అభ్యున్నతికి, పాల ధరను పెంచి పాడి రైతులను ఆదుకున్నది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని స్థానిక ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి అన్నారు. మండలంలోని పోసానిపేట్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ.. గేదె పాలకు ఏడు రూపాయల 10 పైసలు, ఆవుపాలకు నాలుగు రూపాయల 60 పైసలు ధర పెంచి పాడి రైతులను ఆదుకున్న రైతు పక్షపాతి, రైతు బాంధవుడు కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, పాల డైరీ అధ్యక్షులు బలగం వెంకట్, రాములు, గంగారెడ్డి, బాపురెడ్డి, తిరుపతి, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలగం


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్
కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని వారే బలగమని వారి సంక్షేమమే పార్టీ అధిష్టానం ధ్యేయమని జిల్లా కోఆప్షన్ మెంబర్ మజీద్, నసురుల్లాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ అన్నారు. శనివారం నసురుల్లాబాద్ మండలంలోని కంశేట్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గ్రామ కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు, కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. కేంద్రంలోని బీజేపీ తెలంగాణకు చేసింది ఏమీ చేయలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం వారి ఉనికి కాపాడుకోడానికే చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అమలవుతున్న పింఛన్లు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ అమలు చేస్తున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. ఇంటి స్థలం ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు ఇవ్వబోతుందన్నారు.

నిత్యావసర ధరలు పెంచి బీజేపీ పేదల నడ్డి విరుస్తున్నదన్నారు. ఆ పార్టీ వాళ్లు గ్రామనికి వస్తే ముందుగా నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్ ధరలు తగ్గించి గ్రామాల్లోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ రాము, నాయకులు సాయగౌడ్, వెంకటి, రమేష్, షఫీ, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

పట్టా ఉంది.. ప్లాట్ ఎక్కడ..?

- దుబ్బా ప్రాంతంలో నకిలీ పట్టాల దందా



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ
నగరంలో భూముల రేట్లకు రెక్కలు వస్తుండటంతో దాన్ని క్యాష్ చేసుకునేందుకు పలువురు అక్రమార్కులు రంగంలోకి దిగారు. లేని భూములకు పట్టాలు ఇస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. వీరికి పలు శాఖల అధికారులు ముడుపులు తీసుకుంటూ సహకరిస్తుండటంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. చివరికి మోసపోయినట్టు గ్రహిస్తున్న బాధితులు.. పోలీసులను, అధికారులను ఆశ్రయిస్తున్నారు.

నూతన కలెక్టరేట్ అర్సపల్లి బైపాస్ ప్రాంతంలో ఏర్పాటు కావడంతో అక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో అక్కడ భూములు కొనుగోలు చేసేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. వీరి ఆసక్తిని పలువురు అక్రమార్కులు నకిలీ పట్టాలు తయారు చేయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. గిరిరాజ్ కాలేజీ వెనుక వైపున ఉమ్మడి రాష్ట్రంలో గతం ప్రభుత్వం పేదలకు పట్టాలు అందజేసింది. 60-70 గజాల చొప్పున పేదలను గుర్తించి అందజేసింది. కాగా ఆ ప్రాంతంలో లబ్దిదారులు తమ భూములు విక్రయిస్తున్నట్టు నమ్మబలికిస్తున్న అక్రమార్కులు.. వేరే వారి భూమిని చూపిస్తూ.. అక్రమంగా పట్టాలు చేయించి అందజేస్తున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ. 2 లక్షల నుంచి మూడు లక్షల వరకు తీసుకుంటూ స్టాంపులు, సంతకాలు పెట్టి నకిలీ పట్టాలు అందజేస్తున్నారు. తీరా తమకు చూపించిన ప్లాట్‌కు వెళ్లగా.. నిజమైన పట్టాదారులు రావడంతో మోసపోయినట్టు గ్రహించి ఆర్డీవో కార్యాలయాన్ని ఆశ్రయించడంతో బోగస్ పట్టాలుగా తేటతెల్లం అవుతున్నాయి.

సర్వే నెంబర్ 168 పేరుతో పలువురికి పట్టాలు అందజేశారు. చివరకు తాము మోసపోయినట్టు గ్రహించిన బాధితులు.. పోలీసులను ఆశ్రయించారు. అయినా ఫలితం లేకపోవడంతో సీపీని కలిసి మొరపెట్టుకున్నట్టు బాధితులు ఆరోపించారు. అనంతరం కోర్టులో పిటిషన్ వేయడంతో కోర్టు ఆదేశాలతో పోలీసులు కేసు నమోదు చేయడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించి నకిలీ పట్టాలు తయారు చేస్తున్న దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం అందజేసిన వారికి సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్
భిక్కనూర్ మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పున్ణ నిర్మాణానికి గ్రామానికి చెందిన తిరుపరి చంద్రా రెడ్డి 25 వేలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పట్టణానికి చెందిన అడ్వకేట్ నంద రమేష్ 16 వేల 116, బోడ నర్సింలు 10 వేల 116 రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధరాములకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయి రెడ్డి, సర్పంచ్ స్వామి, దుర్గారెడ్డి, నర్సారెడ్డి, కమలాకర్, చంద్రం, రాజయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలి


రిలే దీక్షలో కూర్చున్న నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలని వైఎస్సార్‌టీపీ నాయకులు జమున రాథోడ్ డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలో ర్యాలీ చేపట్టి తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు షర్మిల పిలుపు మేరకు టి సేవ్ అనే నినాదంతో స్టూడెంట్స్ నిరుద్యోగులకై ధర్నా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఉద్యోగులను, విద్యార్థులను టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంలో రాష్ట్రంలో ఉన్నటువంటి రెండు లక్షల ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలని అన్నారు. టీఎస్పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేయాలని, నిరుద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి 3016 వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు గంగారెడ్డి, లాలు నాయక్, గడ రవి, బాపురెడ్డి, పాషా బాయ్, ఖదీర్, నరేష్ నాయక్, మోషన్ పూర్ రాజు, సుభాష్, మోహన్ నాయక్ రమేష్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవ లైఫ్ సైన్స్‌పై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) డిమాండ్


నినాదాలు చేస్తున్న నాయకులు, ప్రజలు

నవతెలంగాణ-భిక్కనూర్
భిక్కనూర్ మండలంలో కొనసాగుతున్న రాఘవ లైఫ్ సైన్స్ కెమికల్ ల్యాబ్ లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నయని, చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొత్త నరసింహులు డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం రియాక్టర్ పేలి కార్మికులకు నష్టం జరిగిందని, ప్రస్తుతం ఆ ల్యాబ్ నుండి వెదజల్లే విషవాయు వల్ల చుట్టూ ఉన్న గ్రామాల్లో రైతులు, కార్మికులు, ప్రజలు కనీసం తిండి తినే పరిస్థితి లేదన్నారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో కంపెనీ ముందు దాదాపు గంట పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. కంపెనీ యాజమాన్యం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు చుట్టూ గ్రామాల్లోని రైతులు, కార్మికులు సమీకరించి ఉద్యమిస్తామన్నారు. సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని, కంపెనీ పై జిల్లా ఎస్పీ, కలెక్టర్, రాష్ట్ర మంత్రులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు


ప్రమాదంలో గాయపడ్డ పలువురు

నవతెలంగాణ-తాడ్వాయి
రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. ఈ ఘటన తాడ్వాయి మండలం బ్రహ్మాజీ వాడి దర్గ వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది. లింగంపేట మండలానికి చెందిన ముగ్గురు బైక్ పై కామారెడ్డి నుంచి లింగంపేట వైపు వెళ్తున్న సమయంలో తాడ్వాయి నుంచి బ్రహ్మాజీవాడి వస్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. బ్రహ్మాజీ వాడి గ్రామం వైపు ఆటోను మలుపుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న బైక్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పైన ఉన్న ముగ్గురికి, ఆటో నడుపుతున్న డ్రైవర్ కు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు, పోలీసులు చికిత్స నిమిత్తం వారిని కామారెడ్డి ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. నలుగురు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసుతన్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి మండలంలోని అన్నా సాగర్ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే జాజల సురేందర్ ఆదేశాల మేరకు సర్పంచ్ నాగరాజు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. దడిగే.రాజులు, జంగిటి.నారాయణ, తెనుగు.లక్ష్మికు ఒక లక్ష యాభై వేల రూపాయలను మంజూరు చేయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో అన్నాగర్ గ్రామ సర్పంచ్ పెరుగు నాగరాజు మార్కెట్ కమిటీ పాలక వర్గాసభ్యులు కరాంగుల మల్లారెడ్డి, టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దడిగే రాములు నాయకులు గొల్లరాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బాసట

- నిత్యావసరాలు అందజేసిన కురుమ యువ చైతన్య సమితి


సరుకులు అందజేస్తున్న కురుమ యువచైతన్య సమితి సభ్యులు


నిత్యావసరాలు అందజేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-భిక్కనూర్
ప్రమాదవశాత్తు ఇల్లు దగ్దమై సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి పలువురు బాసటగా నిలిచారు. ఆర్థిక సాయంతో పాటు నిత్యావసరాలు అందజేశారు. భిక్కనూర్ పట్టణంలో శుక్రవారం ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్‌తో మల్లేశం ఇల్లు కాలిపోయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు శనివారం నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబల్ల సాయి నిఖిల్, ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల స్వామి, కార్యదర్శి కందూరి రాకేష్, మండల ఉపాధ్యక్షుడు నర్సింలు, గ్రామాల అధ్యక్షులు భూపాల్, మహేందర్, కందూరి ఆంజనేయులు , స్వామి, సంతోష్, స్వామి, సతీష్ , రాకేష్, సురేష్, ప్రశాంత్, రమేష్ ,శ్రవణ్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆదుకుంటామని సర్పంచ్ హామీ

కాగా బాధిత కుటుంబానికి పట్టణ సర్పంచ్ తునికి వేణు కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, దుప్పట్లు అందజేసి ఆదుకున్నారు. ప్రమాదవశాత్తు ఇల్లు కాలి పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో ఆదుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ నరేష్, నాయకులు ప్రభాకర్, భరత్, శ్రీనివాస్, నర్సింలు, డప్పు రవి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

సాయి హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సరుకులు అందజేత

సాయి హనుమాన్ సేవ సమితి సభ్యులు.. బాధిత కుటుంబానికి నెలకు సరిపడ నిత్యావసర సరుకులు, బియ్యం అందజేసి తమ దాతృత చాటుకున్నారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గజవాడ నాగరాజు, ధర్మారపు శ్రీరాం, కొండూరి శ్రీనివాస్, బొందుగుల రవి, నీల బాల్ రాజు, నీల అరవింద్, రాజిరెడ్డి, గజవాడ రాజేందర్, సాయి హనుమాన్ సేవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కమ్మర్‌పల్లిలో మంత్రి వేముల పర్యటన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
కమ్మర్‌పల్లి మండలంలో నేడు(ఆదివారం) రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 10.00 గంటలకు కోన సముందర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం ఉదయం 10.30 గ్రామంలోని ఎంఎఫ్‌యూ ఫంక్షన్ హాల్ లో కమ్మర్‌పల్లి క్లస్టర్ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనానికి సతీసమేతంగా హాజరుకానున్నట్టు నాయకులు తెలిపారు. కావున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-ఆర్మూర్

సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్, మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ఇటీవల మరణించడంతో పట్టణానికి చెందిన దక్షిణ భారత రైతు సంఘాల అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడు ఆధ్వర్యంలో శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసి సమయంలో ఆయన మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని, ఆయన మరణం తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన నాయకులు కుంట గంగా మోహన్ రెడ్డి, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఓ అనాథ శవానికి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 3వ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రావణ్‌కుమార్ అనుమతితో నగరంలోని దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ శ్మశానవాటికలో అంత్యక్రియలను శనివారం నిర్వహించినట్టు ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఈ.సి మెంబర్ కాసుల సాయితేజ, చంద జగన్ మోహన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలు నిర్వహిస్తున్న సాయిబాబు

రోడ్డు విస్తరణపై మంత్రి, ఎంపీ స్పందించాలి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రోడ్డు విస్తరణపై ప్రజల్లో నెలకొన్న భయాందోళనలపై జిల్లా మంత్రిగా ప్రశాంత్ రెడ్డి, ఎంపీగా ధర్మపురి అరవింద్ స్పందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు విస్తరణ పనులు చేపడతారని సమాచారం నేపథ్యంలో అంక్సాపూర్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి గ్రామాల్లో రైతాంగంతో పాటు రోడ్డు వెంట ఉన్న నివాస గృహాల వారు, వ్యాపారులు, భవనాల యజమానులు, రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారన్నారు. ఈ సందర్భంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి, జిల్లా పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్నడా? లేడా? అనేటువంటి ఎంపీ అరవింద్‌పై ఈ ప్రాంతంలో భయాందోళనలకు గురవుతున్న ప్రజానీకానికి ఆ భయాందోళనకు సంబంధించిన విషయంలో నివృత్తి చేయాల్సిన బాధ్యత ఇరువురిపై ఉందన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై స్పందించాల్సిన బాధ్యత కూడా మంత్రి, ఎంపీపై ఉంటుందన్నారు. ఎందుకంటే ఈ మధ్య కాలంలోనే నిర్మించిన డివైడర్ ద్వారా ఈ ప్రాంత ప్రజానీకంలో సంతోషంతో స్వాంతన చేకూరి రోడ్లకు సంబంధించిన సమస్య లేదనుకుంటున్న తరుణంలో ఉపద్రవం ఊడిపడినట్టు విస్తరణకు సంబంధించి పేపర్లలో నోటిఫికేషన్ రావడంతో ఇక్కడ ఉన్న రైతులు, గ్రామస్తులు, రోడ్డు పక్కన ఉన్న ఇండ్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, ఏర్గట్ల మండల అధ్యక్షుడు సోమ దేవారెడ్డి, నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, బుచ్చి మల్లయ్య, సల్లూరి గణేష్‌గౌడ్, ఉట్నూరి ప్రదీప్, వేములవాడ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

ప్రాణాల్ని నిలిపే సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

- ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ సందీప్ రావ్



మాట్లాడుతున్న వైద్య నిపుణులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రాణాల్ని నిలిపే సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ రావు పిలుపునిచ్చారు. శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ యువ శక్తి ఆధ్వర్యంలో నగరంలోని ప్రధానమంత్రి కౌశల్ కేంద్రంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ సందీప్ రావ్ హాజరై మాట్లాడుతూ.. సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. గుండె సంబంధిత సమస్యలను తెలిపారు. కార్యక్రమంలో సుజాత, ప్రధానమంత్రి కౌషల్ కేంద్ర ఇన్చార్జి మహేష్, క్లబ్ సభ్యులు మద్దుకూరి సాయిబాబు, సుభాష్, సంజీవన్ రావ్, జగన్మోహన్, వెంకటేష్, సృజన్, రామకృష్ణ, రామేశ్వర్‌రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు చేయిస్తాం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గ్రామాల అభివృద్ధికి ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఉపాధి హామీలో భాగంగా నిధులను మంజూరు చేయించారని, దానిలో భాగంగానే గ్రామంలో నిర్మించే సీసీ రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేసే విధంగా చూస్తామని ఎంపీటీసీ డీకొండ సరిత సుధీర్ అన్నారు. శనివారం ఇందల్‌వాయి మండలంలోని లోలం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీకొండ సరిత సుధీర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎటుచూసినా ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిధులను మంజూరు చేస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకొని పనులను నాణ్యతతో చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వకీల్ గంగాదాస్, కార్యకర్తలు కె.మోహన్, జె.గంగాదాస్, బుమ్మై మధు, సాయిలు, ఎర్ల సాయిలు, వీడీసీ సభ్యులు తోట శివన్న, నాందేవ్, జగడం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- టీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ టి.ఉషాదేవి
- నాలుగు సూపర్‌లగ్జరీ బస్సులు ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజలు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ టి.ఉషాదేవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా డిపో సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, సంస్థ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజల సౌకర్యార్థం నాలుగు సూపర్ లగ్జరీ సర్వీస్‌లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయగిరికి, వింజమూర్‌కు రెండు సర్వీస్‌లు, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు అదనంగా సర్వీస్‌లను ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ కె.కవిత, ఎం.ఎఫ్.గంగాకిషన్, ఎస్.టి.ఐ.పారు, డి.వి.ఎస్ చక్రవర్తి, సేఫ్టీ వార్డెన్ ఎస్.వి.వి.రెడ్డి, ఎస్.డి.ఐ హైమద్, షైబుద్దీన్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న రీజినల్ మేనేజర్

10న నిరసన దీక్షను జయప్రదం చేయాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 10వ తేదీన అన్ని జిల్లా పాత కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి చేపట్టే నిరసన దీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి భోజ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక న్యాయపూరిత సమస్యల పరిష్కారానికి ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ అండ్ తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ వారి పిలుపుమేరకు ఈనెల 10న ఉదయం నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు 11 గంటల నుంచి 1 వరకు ధర్నా నిర్వహించి నిరసన దీక్ష చేయనున్నట్టు వివరించారు. పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామన్నారు. రాష్ట్రంలోని పెన్షనర్లందరికీ కాస్ట్ లెస్ మెడికల్ ట్రీట్మెంట్ అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో కల్పించాలన్నారు. పెన్షనర్‌లందరికీ ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలన్నారు. మూడు డియర్‌లను వెంటనే ప్రకటించి బకాయిలు విడుదల చేయాలన్నారు. పెన్షన్ కమిటేషన్ 15 సంవత్సరాలకు బదులు 12 సంవత్సరాలు పరిమితం చేయాలన్నారు. ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్ చెల్లించాలని పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఆశయ్య, ఉపాధ్యక్షులు భూమాగౌడ్, స్వామిదాస్, యూనిట్ ప్రెసిడెంట్ జగదీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోసంగీలను ఆదుకోండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలో గల గుట్టకు ఆనుకొని నివాసం ఉంటున్న గోసంగీలను ఆదుకుని, వారికి నూతనంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని గోసంగి సంఘం అధ్యక్షులు మల్లెల సాయిచరణ్ కోరారు. శనివారం రూరల్ ఎమ్మెల్యే, టీఎస్ ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆయన నివాసంలో గోసంగి కులసభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సాయిచరణ్ మాట్లాడుతూ.. తమ నివాసపు ఇండ్లు గుట్టకు ఆనుకొని ఉన్నాయని, ఏ క్షణంలో అయినా గుట్టపైన ఉన్న బండరాళ్లు తమ ఇండ్లపైన పడి ప్రాణహాని, ఆస్తి నష్టం సంభవించవచ్చని, కావున తమకు పునరావాసం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పక పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గంగన్న, సలహాదారులు బాలయ్య, రాఘవులు, గ్రామ అధ్యక్షులు శివ, సభ్యులు ధర్మపురి, రమేష్, సాయిలు, నరేష్, చింటూ, లింగం, శ్రీను, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా మానాల మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్ నందు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్ ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక ప్రతిపక్ష నేతగా ఎల్లప్పుడూ ప్రజల కోసం కార్మికుల పక్షాన, బడుగు బలహీనుల పక్షాన యువకుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన పోరాడుతూ, యువతరానికి ఎల్లప్పుడూ అండదండగా ఉంటూ ప్రోత్సహిస్తున్న మోహన్‌రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, అవిన్, గాలిప్రసాద్, ఎన్ఎస్‌యూఐ నాయకులు నిఖిల్ రెడ్డి, సందీప్‌రెడ్డి, కుశాల్‌రెడ్డి, సోహన్, మిక్కీ, కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంబాకు చంద్రకళ, పోల ఉష, కార్యదర్శి విజయలక్ష్మీ, కాంగ్రెస్ నగర మహిళా అధ్యక్షురాలు రేవతి, దేవిదాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్రులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- గంగపుత్ర సంఘం నగర అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని ఇసాయిపేట చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన ఇసాయిపేట గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులపై దేవునిపల్లి ముదిరాజ్ కులస్థులు, గంగపుత్రులపై కత్తులు, రాడ్లు, కొడవళ్లతో దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, దాడి చేసిన వారిపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని గంగపుత్ర సంఘం నగర అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య డిమాండ్ చేశారు.

శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక గాజుల్‌పేట్ గంగపుత్ర సంఘంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చెరువులపై పూర్తి హక్కులు గంగపుత్రులకే ఉండే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాముల లక్ష్మణ్, రాజు, గంగాధర్, సురేష్, గంగాప్రసాద్, మారుతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న గంగపుత్రులు

కోతులు, కొండముచ్చుల బెడదను నివారించండి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాలలో కోతులు, కొండముచ్చుల బెడద నివారించాలని ప్రధానోపాధ్యాయుడు జంగం అశోక్ సంబంధిత అధికారులను కోరారు. పాఠశాల ఆట స్థలంలో కోతులు, కొండ ముచ్చులు విపరీతంగా నానాహంగామా సృష్టిస్తున్నాయని ఆయన తెలిపారు. తరగతి గదుల నుంచి విద్యార్థులు బయటకు రావడానికి భయపడుతున్నారని, విద్యార్థుల పట్ల వెలికి చేష్టలు చేస్తూ హంగామా చేస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల పాదరక్షలను సైతం ఎత్తుకెళ్తున్నాయని, వాటితో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారని వివరించారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజనం చేసే సమయంలో విద్యార్థులపైకి వస్తున్నాయని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు వాటిని నివారించాలని ఆయన కోరారు.



పాఠశాల వద్ద కోతులు

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ-నవీపేట్

అకాల వర్షానికి ఆరబెట్టిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందని, ఆ ధాన్యాన్ని ప్రభుత్వం ఎమ్మెస్పీ ధరకు కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని కమలాపూర్ గ్రామంలో నష్టానికి గురైన పంటను పరిశీలించారు. శనివారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. అకాల వర్షానికి రైతులు పండించిన ధాన్యం వర్షపు నీటికి తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు చెల్లించాలని, మామిడి, వాణిజ్య పంటలు నష్టపోయిన రైతులకు రూ.40వేల చొప్పున చెల్లించాలని, వరి పంటను ఎలాంటి షరతులు లేకుండా ఎమ్మెస్పీ ధరకు కొనుగోలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన రైతులకు ప్రతినెల రూ.5వేల పెన్షన్‌ను అందించాలని, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ. 18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు దేవేందర్ సింగ్, రాంసింగ్, కిషన్, కమలాపూర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామంలో నేడు నిర్వహించే బి.ఆర్.ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తరలి రావాలని మండలంలోని పిప్రి, ఆలూర్, గోవింద్‌పేట్, పెర్కిట్ సొసైటీల చైర్మన్లు సోమ హేమంత్‌రెడ్డి, కళ్లెం భోజారెడ్డి, బంటు మహిపాల్, పెంట భోజారెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గోవింద్‌పేట్, ఖానాపూర్ గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలని కార్డులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు పుట్టింటి లింబారెడ్డి, జడ్పీటీసీ మెట్టు సంతోష్, సర్పంచులు బండమీది జమున గంగాధర్, సింగిరెడ్డి మోహన్, ఖానాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చామంతి సుధాచారి తదితరులు పాల్గొన్నారు.



కార్డులను పంపిణీ చేస్తున్న నాయకులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



పంపిణీ చేసిన చెక్కులతో లబ్దిదారులు

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని పలువురు లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగాదర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎడ్ల రాజేశ్వర్ రెడ్డి, ఎంపీపీ బీమా జమున, మిట్టపల్లి మైపాల్, ఆర్‌టీఐ సభ్యులు రేగుళ్ల రాములు, సామ మైపాల్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి ప్రశాంత్‌రెడ్డికి వేల్పూర్ మండల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

కరోనా నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



విద్యార్థులకు మాస్కులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రస్తుత రోజుల్లో మరోమారు కరోనా విజృంభించే అవకాశాలున్న నేపథ్యంలో గ్రామస్తులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ బట్టు హనుమండ్లు అన్నారు. మండలంలోని మంగల్‌పాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం ఉచితంగా మాస్కులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి పాఠశాలలకు హాజరు కావాలని ఆయన గుర్తు చేశారు. పాఠశాల ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, గ్రామపెద్దలు, పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

సాలురా మండలంలోని జాడి జమాల్పూర్ గ్రామంలో శనివారం ప్రముఖ వ్యాపారవేత్త షేక్ హైమద్ హుస్సేన్ (బాబు) తాను పుట్టి పెరిగిన గ్రామం జాడీజమాల్ పూర్‌లో 45 మంది నిరుపేద కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాస దీక్ష పరులకు నిత్యావసర సరుకులను షేక్ మజార్ అలీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం మైనార్టీల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ నాయకులు హుస్సేన్ ఖాన్, షేర్ ఖాన్, కారామత్ అలీ, అంజాత్, సుభాని, పాషా భాయ్, రాజమియా, లాలామాద్, నజీర్ మియా, బాబుఖాన్, హైమద్ ఖాన్, మౌలానా పాల్గొన్నారు.